
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
ఎన్.టి.ఆర్ జిల్లా వార్తలు
శనివారం 3 ఆగస్టు 2024



లైట్ మెట్రోపై మళ్లీ ఆశలు



మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీగా రామకృష్ణారెడ్డి నియామకం

- విజయవాడ-అమరావతి లైట్ మెట్రో ప్రాజెక్టు కదిలే అవకాశం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీగా రామకృష్ణారెడ్డిని ప్రభుత్వం నియమించటంతో విజయవాడ లైట్ మెట్రోరైల్ ప్రాజెక్టుపై ఆశలు కలుగుతున్నాయి. విజయవాడ-అమరావతిని అనుసంధానించేలా గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎండీగా ఉన్న రామకృష్ణారెడ్డి నేతృత్వంలోనే డీపీఆర్‌కు రూపకల్పన చేశారు. ఎన్నికల అనంతరం తుది డీపీఆర్ వచ్చింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని తొక్కిపెట్టింది. ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో మెట్రోపై ఆశలు నెలకొన్నాయి. ఇదే తరుణంలో రామకృష్ణారెడ్డిని తిరిగి నియమించటంతో విజయవాడ-అమరావతి లైట్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు ముందుకు పడనున్నాయి.

వైసీపీ హయాంలో వెనక్కి..

విజయవాడ లైట్ మెట్రోరైల్ ప్రాజెక్టుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే డీపీఆర్ తయారీకి గ్లోబల్ టెండర్లను పిలిచారు. శిస్ట్రా అనే సంస్థ దక్కించుకుంది. దాదాపు రూ.25 వేల కోట్లతో ఈ డీపీఆర్‌ను సిద్ధం చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ఈ ప్రాజెక్టు అంచనాలు తగ్గించాలని ఆదేశించారు. దీనిని రూ.15 వేల కోట్లకు తగ్గించినా తొక్కిపెట్టారు. తుది డీపీఆర్‌లో మొత్తం నాలుగు కారిడార్లను ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ కారిడార్లపై మళ్లీ ఆశలు నెలకొన్నాయి. అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. రామకృష్ణారెడ్డి ఎండీగా బాధ్యతలు చేపట్టాక.. విజయవాడ-అమరావతి లైట్ మెట్రోరైల్ ప్రాజెక్టును కదిలించే అవకాశం కనిపిస్తోంది.

కొత్తగా..

53 మంది ఇన్‌స్పెక్టర్ల మార్పు

కమిషనరేట్‌లో భారీగా బదిలీలు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : పోలీసు కమిషనరేట్‌లో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 53 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇక్కడికి వచ్చిన వారిని తిరిగి ఏలూరు రేంజ్‌కు పంపారు. కొన్నేళ్లుగా కమిషనరేట్ పరిధిలోనే విధులు నిర్వర్తిస్తున్న ఇన్‌స్పెక్టర్లను ఏలూరు రేంజ్‌కు సరెండర్ చేశారు. కొంతమందిని వీఆర్‌కు పంపారు. పోస్టింగ్‌ల కోసం సిఫార్సులు తీసుకున్న చాలామంది ఇన్‌స్పెక్టర్లను పక్కన పెట్టారు. వారికి వేర్వేరు స్థానాలు కేటాయించారు.

- తరువాయి 6లో

దేవుడి సొమ్మును దేవదాయ శాఖ అధికారులే దోచేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన కార్యనిర్వాహక అధికారులే ఈ దోపిడీలో కీలక పాత్రధారులవుతున్నారు. ఉయ్యూరులోని శ్రీసోమేశ్వరస్వామి దేవస్థానంలో చోటుచేసుకున్న స్వాహాపర్వమే ఇందుకు నిదర్శనం. సోమేశ్వరుడికి చెందిన సుమారు రూ.4 కోట్లను దేవదాయ శాఖ అధికారులు మింగేశారు.



సోమేశ్వరుడి సొమ్ము స్వాహా

ఉయ్యూరు సోమేశ్వర ఆలయంలో రూ.4 కోట్లు హాంఫట్

- ఆలయానికి 26 ఎకరాల పొలం.. హైవే నిర్మాణంలో పోయిన 6 ఎకరాలు
- నష్టపరిహారంగా రూ.8 కోట్లు.. ఎఫ్‌డీ చేసిన అధికారులు
- ఐదేళ్లుగా వడ్డీ రూపంలో వచ్చిన మొత్తం స్వాహా
- ఆలయానికి వచ్చే ఆదాయంలోనూ చేతివాటం

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరులో శ్రీసోమేశ్వరస్వామి దేవస్థానానికి సుమారు 26 ఎకరాల పొలం ఉంది. ఈ భూమిలోని ఆరు ఎకరాలు విజయవాడ-మచిలీపట్నం హైవే నిర్మాణంలో పోయింది. నష్టపరిహారంగా దేవస్థానానికి రూ.8.36 కోట్లు అందాయి. 2018లో ఈ మొత్తాన్ని బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దానిపై అప్పట్లో ఏడాదికి రూ.55 లక్షల పైబడి వడ్డీ వచ్చేది. దేవదాయ శాఖ నిబంధనల ప్రకారం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చిన వడ్డీలో 2/3వ వంతు మొత్తాన్ని మళ్లీ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలి. మిగిలిన 1/3వ వంతు మొత్తాన్ని దేవస్థానం ఖర్చుల నిమిత్తం వినియోగించుకునే వెసులుబాటు ఉంది. అంటే.. వడ్డీగా వచ్చిన మొత్తంలో రూ.36.60 లక్షలను ఏటా మళ్లీ డిపాజిట్ చేయాలి. ఇలా వచ్చిన వడ్డీ మొత్తాన్ని 2018 నుంచి 2019 వరకు దేవస్థానం సిబ్బందే బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో భద్రపరిచారు. దీంతో 2019 నాటికి సుమారు రూ.10 కోట్ల వరకు దేవస్థానానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో నిల్వ ఏర్పడింది. ఆ తర్వాత బాధ్యతలు స్వీకరించిన ఈవో సురేశ్.. వడ్డీ మొత్తాన్ని పక్కదారి పట్టించేశారు. ఏడాదికి రూ.70 లక్షల పైచిలుకు వడ్డీ రూపంలో వస్తున్నా, అందులో రూ.57 లక్షలను ఎఫ్‌డీల రూపంలో మళ్లీ బ్యాంకులో వేయాల్సి ఉన్నా, ఐదేళ్లుగా ఆ విధానం అమలు కావట్లేదు. దీంతో దేవస్థానానికి చెందాల్సిన రూ.2.85 కోట్లు పక్కదారి పట్టాయి. మిగిలిన రూ.1.15 కోట్లను ఆలయ ఖర్చుల కోసం వినియోగించుకునే వెసులుబాటు ఉంది. ఆ మొత్తాన్ని కూడా దొంగ లెక్కలతో దోచేశారు.

ఆలయ ఆదాయం కూడా..

ఉయ్యూరు పట్టణంలో సోమేశ్వరస్వామి ఆలయానికి 9 దుకాణాల సముదాయం ఉంది. వీటి నుంచి ఏడాదికి రూ.లక్షన్నర వరకు ఆదాయం వస్తుంది. ఆలయానికి మిగిలిన 20 ఎకరాల్లో 10 ఎకరాలకు సంబంధించిన లీజును అర్చకుల జీతభత్యాలకు వినియోగిస్తుండగా, మిగిలిన 10 ఎకరాల నుంచి ఏడాదికి రూ.3 లక్షల వరకు ఆదాయం వస్తోంది. వీటన్నింటినీ ఆలయ ఖర్చులకు లెక్కలు కట్టేశారు. వాస్తవానికి ఆలయంలో జరిగే ఏ చిన్న పనైనా దాతలు ముందుకొచ్చి చేయిస్తుంటారు. చివరికి ఏటా జరిగే ఉత్సవాలు సైతం దాతల ఖర్చులతోనే చేస్తుంటారు. ఈ పనులను సైతం ఆలయం సొమ్ముతో చేసినట్లు చూపి నిధులు స్వాహా చేయడం గమనార్హం.

మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని అండతో..

ఉయ్యూరు సోమేశ్వరస్వామి ఆలయ ఈవో సురేశ్ గతంలో కొండాలమ్మ ఆలయంలో ఈవోగా విధులు నిర్వహించారు. గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఆశీసులతో చాలాకాలం అక్కడే ఆయన విధులు నిర్వహించారు. ఆ సమయంలోనూ ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయి. హుండీల లెక్కింపు సమయంలో అటెండర్లు, అర్చకుల సాయంతో డబ్బు పక్కదారి పట్టించేవారన్న ఆరోపణలు ఉన్నాయి. కొడాలి నాని ఆశీసులు ఉండటంతో అధికారులెవరూ ఈయనపై చర్యలు తీసుకునే సాహసం చేసేవారు కాదు. సోమేశ్వర ఆలయంలో జరిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. వాటిపై వడ్డీల గోల్‌మాల్‌పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగుచూసే అవకాశం ఉంది



వంశీ ఎక్కడ?

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేస్తారా? లేదా? అనే అంశంపై టీడీపీ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ 71వ నిందితుడిగా ఉండటంతో ఆయన్ను అరెస్టు చేశారని శుక్రవారం ప్రచారం జరిగింది. వంశీ ప్రధాన అనుచరులు యూసఫ్ పఠాన్, సర్నాల రమేశ్‌ను మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఎస్పీ గంగాధర్ స్పష్టం చేశారు. ఈ కేసులో విచారణ కొనసాగుతోందని, ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశామని యూసఫ్ పఠాన్‌ను శనివారం కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. తాజా పరిణామాలతో వంశీ ఎక్కడ ఉన్నాడన్న అంశం సర్వత్రా ఆసక్తి రేపుతోంది.

అమెరికాకి వెళ్లిపోయాడా?

దేశంలోనే ఉన్నాడా?

- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 71వ నిందితుడిగా వంశీ
- ఈ కేసులో అరెస్టు చేశారంటూ ప్రచారం.. అరెస్టును ఖండించిన ఎస్పీ
- వంశీ అనుచరులను అదుపులోకి తీసుకున్నట్టు ప్రకటన

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : గన్నవరం టీడీపీ కార్యాలయంపై 2023, ఫిబ్రవరి 20న అప్పటి ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సుమారు 5 గంటలపాటు యథేచ్ఛగా విధ్వంసం సృష్టించారు. దీనిపై అప్పట్లో టీడీపీ నాయకులు కేసులు పెట్టినా పోలీసులు విచారణను అటకెక్కించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ కేసు ఊపిరిపోసుకుంది. అప్పట్లో విధ్వంసం సృష్టించిన వారిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పలువురికి బెయిల్ కూడా వచ్చింది. ఈ కేసులో 71వ నిందితుడిగా వంశీ పేరు ఉంది. ఈ నేపథ్యంలో వంశీని అరెస్టు చేస్తారా లేదా అన్న అంశంపై టీడీపీ శ్రేణుల్లో విస్తృత చర్చ నడుస్తోంది. అసలు వంశీ దేశంలో ఉన్నారా లేక అమెరికా వెళ్లిపోయారా అన్న అంశంపై స్పష్టత కొరవడింది.

వంశీ అరెస్టుపై వదంతులు

వంశీ అరెస్టుపై అనేక వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే శుక్రవారం మధ్యాహ్నం వంశీ సతీమణి గన్నవరం వచ్చారు. వంశీ ఉపయోగించే వాహనశ్రేణిలోనే ఆమె తన బంధువుల ఇంటికి వెళ్లారు. వంశీ వచ్చారన్న సందేహంతో పోలీసులు ఆ వాహనాలను తనిఖీ చేశారు. దీంతో వంశీని అరెస్టు చేశారన్న వార్త ప్రచారంలోకి వచ్చింది. అయితే వంశీ అసలు ఎక్కడ ఉన్నారన్న దానిపై ఆయన అనుచరులే భిన్న కథనాలను ప్రచారం చేస్తున్నారు. వంశీ అమెరికా వెళ్లిపోయారని ఆయన సన్నిహితుల్లో కొందరు ప్రచారం చేస్తుండగా, వంశీ ఇటీవల అమెరికా నుంచి తిరిగి వచ్చారని ప్రస్తుతం రాజస్థాన్ లేదా బెంగళూరులో ఉంటున్నారని ఆయన అనుచరుల్లోనే మరో వర్గం చెబుతోంది. దీనిపై పోలీసుల్లోనూ స్పష్టత లేదు.

వైసీపీతో అంటకాగిన వారికే అందలం..!

వివాదాస్పదంగా తహసీల్దార్ల బదిలీలు

- విజయవాడ రూరల్, మైలవరం మండలాల కేటాయింపుపై ఆరోపణలు
- వైసీపీ అరాచకాలను ఎదురొడ్డిన వారికి స్థానచలనం
- ఏడాది సర్వీసును కూడా పట్టించుకోని పరిస్థితి
- జిల్లావ్యాప్తంగా 21 మంది తహసీల్దార్లకు పోస్టింగ్



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : బదిలీపై సొంత జిల్లాకు వచ్చిన తహసీల్దార్లకు శుక్రవారం మండలాలు కేటాయించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంటకాగిన తహసీల్దార్లకు ప్రధానమైన ఫోకల్ పోస్టులు ఇవ్వటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ రూరల్, మైలవరం మండలాలకు కేటాయించిన తహసీల్దార్లు గత ప్రభుత్వానికి అంటకాగి పనిచేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించారన్న ఆరోపణలు ఉన్నాయి.

- విజయవాడ రూరల్ మండల తహసీల్దార్‌గా సుగుణను పంపించారు. ఇందుకోసం ఆమె సీసీఎల్ఏ, జిల్లా యంత్రాంగ స్థాయిలో బలమైన లాబీయింగ్ చేశారని సమాచారం. సుగుణకు పోస్టింగ్ కోసం ఒక జేఏసీ కూడా కృషి చేయటం గమనార్హం. ఆమె గత ప్రభుత్వ హయాంలో ఆర్అండ్ఆర్ విభాగంలో పనిచేశారు. కాగా, ఈమె కోసం ప్రస్తుతం విజయవాడ రూరల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జాహ్నవిని మరోచోటకు బదిలీ చేశారు. జాహ్నవికి ఒక్క సంవత్సరం మాత్రమే సర్వీసు ఉండటంతో ఎన్నికల ముందు ఇతర జిల్లాకు బదిలీ చేయలేదు. అతి తక్కువ సర్వీసు దృష్ట్యా జాహ్నవిని కదిలించొద్దని ఇటీవల కొందరు రెవెన్యూ సంఘ నేతలు జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే, గతంలో విజయవాడ రూరల్ మండలంలో వైసీపీ నేతల అక్రమ క్వారీయింగ్‌ను జాహ్నవి అడ్డుకున్నారు. దీనికి బహుమానంగా ఆమెను అప్పటి వైసీపీ మైనింగ్ మాఫియా బదిలీ చేయించింది. సర్వీసు కొద్దినెలలే ఉన్నప్పటికీ జాహ్నవిని బదిలీ చేశారు. ఆ తర్వాత ఎన్నికల సమయంలో మళ్లీ విజయవాడ రూరల్ మండల తహసీల్దార్‌గా నియమించారు. ఇప్పుడు ఆమెను పక్కకు తప్పించి సుగుణకు పోస్టింగ్ ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది.

కొత్త తహసీల్దార్లకు కేటాయించిన మండలాలు	
షేక్ ఇంతియాజ్ పాషా	విజయవాడ వెస్ట్
బి.హేమకుమారి	విజయవాడ ఆర్డీవో ఆఫీసు
సీహెచ్ దుర్గాప్రసాద్	ఎన్టీఆర్ కలెక్టరేట్
ఎం.పాల్	చందర్లపాడు
ఎస్.సురేష్‌బాబు	నందిగామ
జి.బాలకృష్ణారెడ్డి	మైలవరం
సీహెచ్ వెంకటేశ్వర్లు	జి.కొండూరు
ఎస్.నరసింహారావు	వత్సవాయి
జె.సుశీలాదేవి	రెడ్డిగూడెం
బి.అనయ్య	ఏ.కొండూరు
ఎం.సూర్యారావు	విజయవాడ సెంట్రల్
కె.లక్ష్మీ కల్యాణి	విస్సన్నపేట
ఎస్.శ్రీనివాసరెడ్డి	ఎన్టీఆర్ కలెక్టరేట్ ఏవో
వి.రాజకుమారి	గంపలగూడెం
కె.లక్ష్మీ	తిరువూరు
ఎం.వెంకటరామయ్య	జగ్గయ్యపేట
ఆర్‌వీవీ రోహిణి	విజయవాడ ఈస్ట్
ఏ.శాంతిలక్ష్మి	పెనుగంచిప్రోలు
వి.జాహ్నవి	కంచికచర్ల
బి.సుగుణ	విజయవాడ రూరల్
సీహెచ్ శిరీషాదేవి	విజయవాడ నార్త్ (ఎఫ్ఏసీ)

- వైసీపీ ప్రభుత్వ హయాంలో గంపలగూడెంలో ఏకపక్షంగా పనిచేసిన జి.బాలకృష్ణారెడ్డిని మైలవరం మండల తహసీల్దార్‌గా నియమించారు. బాలకృష్ణారెడ్డి వివాదాస్పదుడు. గంపలగూడెం మండల పరిధిలో నకిలీ పొసెషన్ పట్టాలకు సంబంధించిన కేసు విచారణ విషయంలో నిర్లక్ష్యం వహించి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నాడు. కట్టలేరు నదీ పరివాహక ప్రాంతంలో వైసీపీ నేతలు అక్రమంగా ఇసుకను తన్నుకుపోతున్నా, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికితోడు చెరువులను చెరపట్టిన వైసీపీ నేతలపై సానుభూతి చూపించారన్న విమర్శలు వచ్చాయి. వైసీపీకి అంటకాగి పనిచేసిన తహసీల్దార్ బాలకృష్ణారెడ్డికి మైలవరం మండలంలో పోస్టింగ్ కల్పించటం గమనార్హం.



పింగళి వెంకయ్య ముని మనుమరాలికి సన్మానం

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలుగువారి కీర్తిపతాక, త్రివర్ణ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన ముని మనుమరాలు మనిపల్లి చాయాదేవిని టీడీపీ నేతలు శుక్రవారం సన్మానించారు. గొల్లపూడిలోని ఆమె నివాసానికి వెళ్లిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఇతర టీడీపీ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సన్మానించారు. మహిళా నాయకురాలు నర్రా క్రాంతి, నర్రా వాసు, షేక్ కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు. - గొల్లపూడి

వైభవంగా పంద్రాగస్టు వేడుకలు

- ఐజీఎం స్టేడియంలో ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష 6లో

ఇసుక ఎక్కడెక్కడ..?

- చందర్లపాడు మండలంలో కృష్ణానదిలో మూడు ప్రదేశాల గుర్తింపు
- 7.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక ఉన్నట్టు అంచనా
- పర్యావరణ అనుమతుల కోసం మైనింగ్ లేఖ



(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : కృష్ణానదిలో ఇసుక లభ్యత ఎక్కడ ఉందన్న దానిపై సర్వే పూర్తయింది. భూగర్భ గనుల శాఖ, జలవనరుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సంయుక్తంగా చేసిన సర్వేలో చందర్లపాడు మండలంలో మూడు ప్రదేశాలను గుర్తించారు. ప్రభుత్వం ఇసుకకు సంబంధించి ఒక విధానాన్ని ప్రకటించడానికి ముందే ఉచిత ఇసుకను అమలు చేసింది. భవన నిర్మాణదారులు, డెవలపర్స్ భారీగా కొనుగోలు చేస్తుండటంతో స్టాక్ యార్డుల్లో ఉన్న ఇసుక తగ్గుముఖం పడుతోంది. జిల్లాలోని ఎనిమిది స్టాక్ పాయింట్లలో 3లక్షల69వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉండేది. ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించాక ఈ పాయింట్లలో ప్రస్తుతం 88 వేల మెట్రిక్ టన్నుల ఇసుక మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ఇసుక రాబోయే రోజుల్లో మరింత తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నాయి.

మూడు ప్రదేశాలు.. 7.6 లక్షల క్యూబిక్ మీటర్లు

భూగర్భ గనుల శాఖ, జలవనరుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు జగ్గయ్యపేట నుంచి కృష్ణానదిలో సర్వే చేశారు. చందర్లపాడు మండలంలో ఉన్న కాసరబాద్, కాసరబాద్-4, పొక్కునూరు-5 ప్రాంతాల్లో 7.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత ఉన్నట్టు అంచనా వేశారు. ఇక్కడ యంత్రాలతో తవ్వకాలకు అవకాశం ఉండదని నిర్ధారించారు. అయితే, ఇలా చేయడం వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందని భావించారు. ఇక్కడ నీటి లభ్యతతో పాటు ఇసుక లభ్యత కూడా ఉంటుందని గుర్తించారు. నదిలో ఇసుకను కూలీలతో తవ్వించి బోట్ల ద్వారా ఒడ్డుకు తరలిస్తారు. అక్కడి నుంచి ఎక్స్‌కవేటర్లతో లారీల్లో పోస్తారు. ఇలా చేయడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్రం నుంచి నిపుణుల బృందం వచ్చి ఈ మూడు ప్రాంతాలను పరిశీలిస్తుంది. అనుమతుల కోసం భూగర్భ గనుల శాఖ అధికారులు కేంద్ర పర్యావరణ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి జగ్గయ్యపేట వరకు మొత్తం 15 రీచ్‌లు ఉన్నాయి. ఇక్కడ 15 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఈ రీచ్‌లకు పర్యావరణ శాఖ, సీఎఫ్‌వో (కన్‌సెంట్ ఫర్ ఆపరేషన్స్), సీఎఫ్ఈ (కన్‌సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్) అనుమతులు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా గుర్తించిన ప్రదేశాల్లో ఇసుకను తవ్వడానికి ఈ అనుమతులు రావాల్సి ఉంది.

దుర్గమ్మకు రామయ్య సారె

వన్‌టౌన్, ఆగస్టు 2 : ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు శుక్రవారం భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం తరఫున ఈవో ఎల్.రమాదేవి సారె సమర్పించారు. భద్రాద్రి దేవస్థానం ఈవో, అధికారులు రామయ్య సారెతో వెళ్లగా, వారికి దుర్గగుడి దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భద్రాద్రి దేవస్థానం తరఫున ఈవో సారెను సమర్పించారు. అనంతరం ఆమెకు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. దుర్గగుడి ఈవో కేఎస్ రామారావు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.





ప్రకాశ్‌నగర్‌లో ఫ్రైడే డ్రైడే

భారతీనగర్, ఆగస్టు 2: నాల్గో డివిజన్ పరిధిలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, వీఎంసీ అధికారుల సమక్షంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన, అంతర్గత రోడ్డుల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. సచివాలయం అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆరోగ్యశాఖ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	96, 105, 116
చికెన్ విత్ స్కిన్	180
చికెన్ స్కిన్‌లెస్	190

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.50

శివాలయంలో ప్రత్యేక పూజలు

భారతీనగర్, ఆగస్టు 2: గురునానక్ కాలనీలోని శివాలయంలో శుక్రవారం మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతిచ్చింది టీడీపీనే: గద్దె

గుణదల, ఆగస్టు 2: ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతును ప్రకటించింది టీడీపీయేనని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. స్థానిక 5వ డివిజన్ పరిధిలోని ఆర్సీఎం చర్చివద్ద ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు బడుగువర్గాల నాయకులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దె రామ్మోహన్ విచ్చేశారు. ముందుగా ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి పోరాటాలు చేసిన యోధుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం గద్దె మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు పాటుపడిన అందరినీ స్మరించుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు మంద కృష్ణ మాదిగ 35 ఏళ్ల పోరాటాన్ని కొనసాగించడం సామాన్యమైన విషయం కాదన్నారు. 1995లో వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైనప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా తాను ఎమ్మెల్యేగా ఉన్నామని తెలిపారు. ఈ అంశంపై తుది తీర్పు వచ్చిన సమయంలో కూడా చంద్రబాబు అధికారంలో ఉన్నారని చెప్పారు. నందిపాటి దేవానంద్, సొంగా సంజయ్ వర్మ, మామిడి రాంబాబు, దోమకొండ రవికుమార్, దేవరపల్లి ఆంజనేయ, దోమకొండ రత్నాకర్, ఏసుపోగు మోజెస్, మాచర్ల ఆనంద్, బూరగడ్డ ప్రసాద్, సిద్దెల వివేక్, మల్లెల రామకృష్ణ, పుట్ల రమణ, లవంగి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

రిటైనింగ్ వాల్ వెంబడి రోడ్డు నిర్మిస్తాం: ఎమ్మెల్యే గద్దె

లబ్బీపేట, ఆగస్టు 2: కృష్ణా కరకట్ట రిటైనింగ్ వాల్ వెంబడి రోడ్డు నిర్మించి స్థానికంగా ఉన్న డ్రెయినేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ శివశంకర్ రోడ్డు రిటైనింగ్ వాల్ వెంబడి సైడ్ కాలువలు, డ్రెయినేజీ సమస్యలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం 18 మ్యాన్‌హోల్స్ సంప్‌లు ఎత్తు పెంచేందుకు రూ.19.52 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్డు నిర్మాణం చేయకుండా ఇసుకతో పూడ్చి వేయడంతో డ్రెయినేజీ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. దీని వలన స్థానికులు అవస్థలు పడుతున్నారని, ఈ అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనసేన అధ్యక్షులు గాదిరెడ్డి అమ్ములు, చిప్పాడ నాగేశ్వరరావు, ముమ్మనేని ప్రసాద్ పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా పంద్రాగస్టు వేడుకలు

▸▸ ఐజీఎం స్టేడియంలో ఏర్పాట్లపై

అధికారులతో కలెక్టర్ సమీక్ష

కృష్ణలంక, ఆగస్టు 2 : రాష్ట్రస్థాయి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లపై కలెక్టర్ శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 78వ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు వేడుకలో పాల్గొంటారన్నారు. సుమారు ఆరు వేలమందికి పైగా విద్యార్థులు హాజరుకానున్నారని, వారికి అవసరమైన అల్పాహారం, తాగునీరు అందించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ అధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, ట్రాన్స్‌కో, ఫైర్, ఏపీఎస్ ఆర్టీసీ, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సప్లై తదితర అధికారుల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. సాధారణ పరిపాలన శాఖ వీఐపీలకు వీవీఐపీలకు ప్రొటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారీగా పాస్‌లను మంజూరు చేయాలన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణం తన దృష్టికి తీసుకురావాలన్నారు.

రిహార్సల్స్ నాటికి పూర్తిస్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, ఆర్డీవో భవానీశంకర్, డీసీపీలు గౌతమిశాలి, ఏబీటీఎస్ ఉదయరాణి, కె.చక్రవర్తి, ఏసీపీ కె.దామోదరరావు, సమాచారశాఖ రీజనల్ ఇంజినీర్ సీవీ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యు.వెంకట సుబ్బారావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వీకే విజయశ్రీ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, ఉద్యాన అధికారి పి.బాలాజీకుమార్, వీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ సృజన

5వ పేజీ తరువాయి


53 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

ఇన్‌స్పెక్టర్ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్టేషన్
1. వై.రవికుమార్	వీఆర్	ట్రాఫిక్ 5
2. ఎం.కృపానందం	ట్రాఫిక్ 5	ఏలూరు రేంజ్
3. యు.రామారావు	పీసీఆర్	ట్రాఫిక్ 4
4. జి.దుర్గాప్రసాద్	ట్రాఫిక్ 4	ఏలూరు రేంజ్
5. వి.పవన్ కిషోర్	వీఆర్	పటమట
6. డీకేఎన్ మోహన్‌రెడ్డి	పటమట	ఏలూరు రేంజ్
7. చలుమూరి ప్రకాశ్	వీఆర్	మాచవరం
8. బి.గుణరాము	మాచవరం	వీఆర్
9. పి.కృష్ణమోహన్	వీఆర్	నున్న
10. ఎన్.దుర్గాప్రసాద్	నున్న	ట్రాఫిక్ 2
11. ఎల్.గౌరీనాయుడు	కమిషనరేట్ అటాచ్‌మెంట్	సోషల్‌మీడియా సెల్
12. సీహెచ్‌నాగశ్రీనివాస్	సోషల్‌మీడియా సెల్	సైబర్ క్రైం
13. కె.శివాజీ	సైబర్ క్రైం	అజిత్‌సింగ్ నగర్
14. జి.గురుప్రకాశ్	అజిత్‌సింగ్ నగర్	వన్‌టౌన్
15. డి.దుర్గాశేఖర్‌రెడ్డి	వన్‌టౌన్	ఏలూరు రేంజ్
16. ఎం.సత్యనారాయణ	ఇబ్రహీంపట్నం	గవర్నరుపేట
17. డీవీ రమణ	గవర్నరుపేట	ఏలూరు రేంజ్
18. కె.ఉమామహేశ్వరరావు	భవానీపురం అటాచ్‌మెంట్	భవానీపురం
19. టీబీ రవికుమార్	వీఆర్	టాస్క్‌ఫోర్స్
20. ఎస్ఎస్ఎస్‌వీ నాగరాజు	టాస్క్‌ఫోర్స్	వీఆర్
21. పి.సత్యానందం	వీఆర్	స్పెషల్‌బ్రాంచ్
22. రావి సురేష్‌రెడ్డి	స్పెషల్‌బ్రాంచ్	ఏలూరు రేంజ్
23. కేవీ కృష్ణకుమార్	వీఆర్	సీసీఆర్‌బీ
24. పి.సత్యశ్రీనివాస్	సీఎంఎస్	వీఆర్ అటాచ్డ్ సీఎంఎస్
25. ఎ.చంద్రశేఖర్	వీఆర్	టాస్క్‌ఫోర్స్
26. ఎన్.మురళీకృష్ణ	టాస్క్‌ఫోర్స్	సీసీఎస్
27. బి.బాలమురళీకృష్ణ	వీఆర్	ట్రాఫిక్ 5
28. నున్న రాజు	ట్రాఫిక్ 5	ఏలూరు రేంజ్
29. ఐడీ సువర్ణరాజు	వీఆర్	ట్రాఫిక్ 3
30. ఆర్.విజయ్‌కుమార్	ట్రాఫిక్ 3	ఏలూరు రేంజ్
31. ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ	పీసీఆర్	సీసీఎస్
32. ఎస్.పరమేశ్వర్	సీసీఎస్	ఏలూరు రేంజ్
33. వి.కోటేశ్వరరావు	ట్రాఫిక్ 4	స్పెషల్ బ్రాంచ్
34. డి.కాశీవిశ్వనాథ్	స్పెషల్‌బ్రాంచ్	ఏలూరు రేంజ్
35. కె.కిషోర్‌బాబు	మైలవరం	ట్రాఫిక్ 3
36. ఎస్‌కే అహ్మద్ ఆలీ	ట్రాఫిక్ 3	సీసీఎస్
37. ఎ.శ్రీనివాసరావు	సీసీఎస్	ఏలూరు రేంజ్
38. కె.వాసవి	వీఆర్	మహిళా పీఎస్
39. ఎండీ అహ్మదున్నీసా	మహిళా పీఎస్	వీఆర్
40. అబ్దుల్ సలాం	వీఆర్	సీసీఎస్
41. కె.సతీష్	వీఆర్	సీసీఎస్
42. పి.శ్రీనివాసరావు	వీఆర్	సీసీఎస్
43. బి.సత్యనారాయణ	వీఆర్	పీసీఆర్
44. వి.జానకిరామయ్య	వీఆర్	సైబర్ క్రైం
45. పీఎం రామకృష్ణ	వీఆర్	స్పెషల్‌బ్రాంచ్
46. తిప్పా గణేష్	కొత్తపేట	ఏలూరు రేంజ్
47. ఎస్‌కే అబ్దుల్‌నబీ	తిరువూరు	ఏలూరు రేంజ్
48. బి.వెంకటేశ్వరరావు	ట్రాఫిక్ 1	ఏలూరు రేంజ్
49. సహేరా ఉన్నీసా బేగం	కమిషనరేట్ అటాచ్‌మెంట్	ఏలూరు రేంజ్
50. వై.రాంబాబు	సీసీఎస్	ఏలూరు రేంజ్
51. జి.శంకర్‌నాయక్	సీసీఎస్	వీఆర్
52. టి.చంద్రశేఖర్	సీసీఎస్	వీఆర్
53. ఐవీ నాగేంద్రకుమార్	స్పెషల్‌బ్రాంచ్	వీఆర్

కోనేరు చారిటబుల్ ట్రస్ట్‌కు రూ. లక్ష విరాళం

పటమట: అశ్వినీ నర్సింగ్ హోం వ్యవస్థాపకుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ అట్లూరి రవీంద్రనాథ్ ఠాగూర్ జ్ఞాపకార్థం ఆయన భార్య డాక్టర్ దుర్గారాణి, కుమారులు వినయ్ (కాలిఫోర్నియా), శ్రీకాంత్(ఇంగ్లాండ్)లు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ విద్యానిధికి రూ.లక్ష విరాళం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు కోనేరు నరేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

తిరుపతమ్మ ఆలయ ఈవోగా లీలాకుమార్ బాధ్యతలు



పెనుగంచిప్రోలు, ఆగస్టు 2 : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం అధికారిగా, డిప్యూటీ కమిషనర్ జీవిడిఎల్ లీలాకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా లీలా కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం లీలాకుమార్‌కు అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాలను, స్వామివారి శేషవస్త్రం అందజేశారు. ఇప్పటి వరకు కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్‌నాయుడు సచివాలయ జీఏడీ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ప్రారంభం

లబ్బీపేట, ఆగస్టు 2 : మనదేశానికి వస్త్ర ఉత్పత్తిలో విశిష్ట చరిత్ర, సంస్కృతిలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉందని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. బందరు రోడ్డులోని శేషసాయి కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ, మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం, అంకితభావాన్ని చాటుతున్నాయని అన్నారు. హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనమన్నారు. అనంతరం షోరూం నిర్వాహకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ, సుమారు 20 రాష్ట్రాల నుంచి బనారస్ చీర, భాగల్‌పురి సిల్క్, బెంగళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జామ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు తదితర హస్తకళా వస్తువులు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని, ఈ ప్రదర్శన ఆగస్టు 7వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.



హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ప్రారంభిస్తున్న గద్దె అనురాధ



ప్లాస్మా ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

5 నుంచి పీబీ సిద్ధార్థలో వైజ్ఞానిక ప్రదర్శన

మొగల్రాజపురం, ఆగస్టు 2 : పీబీ సిద్ధార్థ కళాశాలలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్మా రీసెర్చ్ (అణుశక్తి విభాగం) సౌజన్యంతో తొలిసారి 32 నమూనాలతో ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్లాస్మా, దానివల్ల ఉపయోగాలు తదితన అంశాలతో ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఐదు రోజుల ప్రదర్శనలో శాస్త్రవేత్తలు మార్గదర్శనం చేస్తారని చెప్పారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 వరకు ప్రదర్శన ఉంటుందని చెప్పారు. అనంతరం ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ జంపాల తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించండి

▸▸ **ఆర్థికమంత్రికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు వినతి**



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ

గవర్నర్‌పేట, ఆగస్టు 2 : రాష్ట్ర వ్యాప్తంగా 5 వేలమంది కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు శుక్రవారం సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చట్టం చేసి, జీవో నెంబరు 114 విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో 10,117 మందిని రెగ్యులర్ చేయడానికి అనుమతించారని తెలిపారు. విద్యాశాఖలో సుమారు ఐదు వేల మందిని రెగ్యులరైజేషన్ చేయాల్సి ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ ఫైల్ ఆమోదించాలని కోరారు. సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, ఏపీ రెసిడెన్షియల్, గిరిజన సంక్షేమ గురుకులాలలో పనిచేస్తున్న సిబ్బంది పదవీవిరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు.

53 మంది ఇన్‌స్పెక్టర్ల మార్పు

కమిషనరేట్‌లో భారీగా బదిలీలు

ఇన్‌స్పెక్టర్ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ అయిన స్టేషన్
1. వై.రవికుమార్	వీఆర్	ట్రాఫిక్ 5
2. ఎం.కృపానందం	ట్రాఫిక్ 5	ఏలూరు రేంజ్
3. యు.రామారావు	పీసీఆర్	ట్రాఫిక్ 4
4. జి.దుర్గాప్రసాద్	ట్రాఫిక్ 4	ఏలూరు రేంజ్
5. వి.పవన్ కిషోర్	వీఆర్	పటమట
6. డీకేఎన్ మోహన్‌రెడ్డి	పటమట	ఏలూరు రేంజ్
7. చలుమూరి ప్రకాశ్	వీఆర్	మాచవరం
8. బి.గుణరాము	మాచవరం	వీఆర్
9. పి.కృష్ణమోహన్	వీఆర్	నున్న
10. ఎస్.దుర్గాప్రసాద్	నున్న	ట్రాఫిక్ 2
11. ఎల్.గౌరీనాయుడు	కమిషనరేట్ అటాచ్‌మెంట్	సోషల్‌మీడియా సెల్
12. సీహెచ్‌నాగశ్రీనివాస్	సోషల్‌మీడియా సెల్	సైబర్ క్రైం
13. కె.శివాజీ	సైబర్ క్రైం	అజిత్‌సింగ్ నగర్
14. జి.గురుప్రకాశ్	అజిత్‌సింగ్ నగర్	వన్‌టౌన్
15. డి.దుర్గాశేఖర్‌రెడ్డి	వన్‌టౌన్	ఏలూరు రేంజ్
16. ఎం.సత్యనారాయణ	ఇబ్రహీంపట్నం	గవర్నరుపేట
17. డీవీ రమణ	గవర్నరుపేట	ఏలూరు రేంజ్
18. కె.ఉమామహేశ్వరరావు	భవానీపురం అటాచ్‌మెంట్	భవానీపురం
19. బీటీ రవికుమార్	వీఆర్	టాస్క్‌ఫోర్స్
20. ఎస్ఎస్ఎస్‌వీ నాగరాజు	టాస్క్‌ఫోర్స్	వీఆర్
21. పి.సత్యానందం	వీఆర్	స్పెషల్‌బ్రాంచ్
22. రావి సురేష్‌రెడ్డి	స్పెషల్‌బ్రాంచ్	ఏలూరు రేంజ్
23. కేవీ కృష్ణకుమార్	వీఆర్	సీసీఆర్‌బీ
24. పి.సత్యశ్రీనివాస్	సీఎంఎస్ వీఆర్ అటాచ్	సీఎంఎస్
25. ఎ.చంద్రశేఖర్	వీఆర్	టాస్క్‌ఫోర్స్
26. ఎన్.మురళీకృష్ణ	టాస్క్‌ఫోర్స్	సీసీఎస్
27. బి.బాలమురళీకృష్ణ	వీఆర్	ట్రాఫిక్ 5
28. నున్న రాజు	ట్రాఫిక్ 5	ఏలూరు రేంజ్
29. ఐడీ సువర్ణరాజు	వీఆర్	ట్రాఫిక్ 3
30. ఆర్.విజయ్‌కుమార్	ట్రాఫిక్ 3	ఏలూరు రేంజ్
31. ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ	పీసీఆర్	సీసీఎస్
32. ఎస్.పరమేశ్వర్	సీసీఎస్	ఏలూరు రేంజ్
33. వి.కోటేశ్వరరావు	ట్రాఫిక్ 4	స్పెషల్ బ్రాంచ్
34. డి.కాశీవిశ్వనాథ్	స్పెషల్‌బ్రాంచ్	ఏలూరు రేంజ్
35. కె.కిషోర్‌బాబు	మైలవరం	ట్రాఫిక్ 3
36. ఎస్‌కే అహ్మద్ ఆలీ	ట్రాఫిక్ 3	సీసీఎస్
37. ఎ.శ్రీనివాసరావు	సీసీఎస్	ఏలూరు రేంజ్
38. కె.వాసవి	వీఆర్	మహిళా పీఎస్
39. ఎండీ అహ్మదున్నీసా	మహిళా పీఎస్	వీఆర్
40. అబ్దుల్ సలాం	వీఆర్	సీసీఎస్
41. కె.సతీష్	వీఆర్	సీసీఎస్
42. పి.శ్రీనివాసరావు	వీఆర్	సీసీఎస్
43. బి.సత్యనారాయణ	వీఆర్	పీసీఆర్
44. వి.జానకిరామయ్య	వీఆర్	సైబర్ క్రైం
45. పీఎం రామకృష్ణ	వీఆర్	స్పెషల్‌బ్రాంచ్
46. తిప్పా గణేష్	కొత్తపేట	ఏలూరు రేంజ్
47. ఎస్‌కే అబ్దుల్‌నబీ	తిరువూరు	ఏలూరు రేంజ్
48. బి.వెంకటేశ్వరరావు	ట్రాఫిక్ 1	ఏలూరు రేంజ్
49. సహేరా ఉన్నీసాబేగం	కమిషనరేట్ అటాచ్‌మెంట్	ఏలూరు రేంజ్
50. వై.రాంబాబు	సీసీఎస్	ఏలూరు రేంజ్
51. జి.శంకర్‌నాయక్	సీసీఎస్	వీఆర్
52. టి.చంద్రశేఖర్	సీసీఎస్	వీఆర్
53. ఐవీ నాగేంద్రకుమార్	స్పెషల్‌బ్రాంచ్	వీఆర్

అత్యంత వైభవంగా పంద్రాగస్టు

▸▸ **ఐజీఎం స్టేడియంలో ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**



ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ సృజన

కృష్ణలంక, ఆగస్టు 2 : రాష్ట్రస్థాయి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాట్లపై కలెక్టర్ శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 78వ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు వేడుకలో పాల్గొంటారన్నారు. సుమారు ఆరు వేలమందికి పైగా విద్యార్థులు హాజరుకానున్నారని, వారికి అవసరమైన అల్పాహారం, తాగునీరు అందించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ అధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌కో, ఫైర్, ఏపీఎస్ఆర్టీసీ, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సప్లై తదితర అధికారుల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. సాధారణ పరిపాలన శాఖ వీఐపీలకు వీవీఐపీలకు ప్రొటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారీగా పాస్‌లను మంజూరు చేయాలన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి సమస్యలు ఎదురైనా తక్షణం తన దృష్టికి తీసుకురావాలన్నారు. రిహార్సల్స్ నాటికి పూర్తిస్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, ఆర్డీవో భవానీశంకర్, డీసీపీలు గౌతమిశాలి, ఏటీటీఎస్ ఉదయరాణి, కె.చక్రవర్తి, ఏసీపీ కె.దామోదరరావు, సమాచారశాఖ రీజనల్ ఇంజినీర్ సీవీ కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యు.వెంకట సుబ్బారావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ వీకే విజయశ్రీ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, ఉద్యాన అధికారి పి.బాలాజీకుమార్, వీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్‌లపై దృష్టి సారించండి

▸▸ **రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ** ▸▸ **రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ సృజన**



వివిధ శాఖల అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

కృష్ణలంక, ఆగస్టు 2 : ఎన్టీఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, ఇందుకు ప్రధానంగా ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్)లపై సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశం జరిగింది. పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, డీసీపీ (లా అండ్ ఆర్డర్) గౌతమి శాలి, డీసీపీ (ట్రాఫిక్) కె.చక్రవర్తి, డిప్యూటీ రవాణా కమిషనర్ ఎం.పురేంద్ర తదితరులు హాజరయ్యారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, బ్లాక్ స్పాట్‌లు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీం-2022, ఐ-రాడ్ అమలు, వీఎంసీ సురక్షిత రవాణా ప్రణాళిక, రహదారి ప్రమాదాల నివారణ చర్యలపై చర్చించారు. గత సమావేశంలో తీసుకొన్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకల్పించే అస్త్రం-ఏఎస్‌టీఆర్ఎం (యాక్షనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) యాప్‌పైనా చర్చించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ బెంగళూరులో అమల్లో వుంది. అదేవిధంగా జిల్లాలో రహదారి ప్రమాదాల వివరాలను డిప్యూటీ రవాణా కమిషనర్ ఎం.పురేంద్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

139 బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు

కలెక్టర్ సృజన మాట్లాడుతూ అధికారులు నిబద్ధత, సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-30, ఎన్‌హెచ్-65, ఎన్‌హెచ్-192, ఎన్‌హెచ్-236, ఎన్‌హెచ్-32, ఇతర రహదారుల్లో మొత్తం 139 బ్లాక్ స్పాట్‌లు గుర్తించడం జరిగిందని, ఈ ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించి ముందు ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్‌బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఐ-రాడ్ యాప్‌లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్టర్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలపై విద్యా సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే సమయంలో 108 వాహనాల స్పందన సమయాన్ని మరింత మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్‌సీసీ సమావేశంలో ప్రతి నిర్ణయాన్ని పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ సృజన సూచించారు.

సరైన డేటా విశ్లేషణతో ప్రణాళికల రూపకల్పన : సీపీ రాజశేఖరబాబు

విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్‌టైం డేటా విశ్లేషణతో ప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకోనున్నట్టు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. ఇబ్రహీంపట్నం పీఎస్ పరిధిలో 23 బ్లాక్‌స్పాట్‌లను గుర్తించడం జరిగిందని, ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నట్టు తెలిపారు.

108 వాహనాలు ఇప్పటికే జీపీఎస్‌తో అనుసంధానమై ఉన్నాయని, మిగిలిన అంబులెన్సులను కూడా అనుసంధానం చేయాల్సిన అవసరం వుందన్నారు. సమావేశంలో వీఎంసీ అదనపు కమిషనర్ కేవీ సత్యవతి, డీపీవో ఎన్వీ శివప్రసాద్ యాదవ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీసీకే నాయక్, ఆర్అండ్‌బీ ఎస్ఈ వీకే విజయశ్రీ, పాఠశాల విద్యాశాఖ ఏడీ కేవీఎన్ కుమార్, ఎన్‌హెచ్ఏఐ మేనేజర్ కె.లత, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

▸▸ **అధికారులతో కలెక్టర్ బాలాజీ**

మచిలీపట్నం టౌన్ , ఆగస్టు 2 : కృష్ణా జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం తన చాంబర్‌లో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖల అధికారులతో హాస్టల్ విద్యార్థుల బాగోగులు, హాస్టల్ నిర్వహణలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాస్టల్‌లో విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. దివ్యాంగులకు చేతి కర్రలు, వినికిడి యంత్రాలు ఇవ్వాలన్నారు. బీసీ సంక్షేమ శాఖలో నిధుల కొరత తక్కువగా ఉందని అధికారులు అన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖాధికారి డీడీ షేక్ షాహిద్, బాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ శంకరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖాధికారి బి ప్రకాష్ రావు, విభిన్న ప్రతిభావంతుల అధికారి వాగ్దేవు కామరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పింఛన్ సొమ్ముతో ఉడాయించిన అగ్రికల్చర్ అసిస్టెంట్

గన్నవరం: సచివాలయం-1లో పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.రోశయ్య పింఛన్ డబ్బులతో ఉడాయించడంతో అతడ్ని సస్పెండ్ చేశారు. గురువారం అగ్రికల్చర్ అసిస్టెంట్ రోశయ్య రూ.1.86 లక్షలు పింఛన్ డబ్బులో ఉదయం 11గంటల వరకు పంపిణీ చేశాడు. మరో 14 మందికి చెందిన రూ.52.500 మొత్తం ఇవ్వకుండా ఫోన్ స్విచ్చాఫ్ చేసి వెళ్లిపోయాడు. రోశయ్య ఎంతసేపటికి రాకపోవడంతో రోశయ్యపై శుక్రవారం పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రోశయ్యను వ్యవసాయ శాఖ జేడీ సస్పెండ్ చేశారు.

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మరొకరి అరెస్టు

గన్నవరం : గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మరొకరిని పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. మొత్తం 71 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తొలుత 15 మందిని, తరువాత విడివిడిగా ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి, రిమాండ్‌కు పంపారు. శుక్రవారం సన్నాల రమేష్‌ను అరెస్టు చేసి గన్నవరం కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి 14రోజులు రిమాండ్ విధించటంతో స్థానిక సబ్‌జైలుకు తరలించారు. ఇప్పటి వరకూ 19 మందిని అరెస్టు చేశారు. ఏ 33గా ఉన్న పఠాన్ యాసఫ్‌ఖాన్ పోలీసుల అదుపులో ఉన్నారు. అతడిని శనివారం కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు.

అవయవదానంపై అవగాహన పెరగాలి

▸▸ **మంత్రి సత్యకుమార్ యాదవ్**



అవయవ దాతల కుటుంబసభ్యులను సత్కరిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

వన్‌టౌన్ ఆగస్టు 2 : అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలని, మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడానికి జీవన్‌దాన్ మహాదానమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జీవన్‌దాన్ ఆధ్వర్యంలో జాతీయ అవయవదాన వారోత్సవాలను పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అవయవ దానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. కొన్ని మత ఆచారాలు అవయవ దానం చేస్తే జీవుడు దైవంలో ఐక్యం కాదన్న అపోహ ఉందని, కానీ మనిషి ప్రాణం నిలబెడితే ఆ దైవం కూడా అనుగ్రహిస్తాడని చెప్పారు. ఏటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అవయవ దానంలో దేశ నిష్పత్తి 0.9 ఉండగా, రాష్ట్ర నిష్పత్తి 0.3 మాత్రమే ఉందని గుర్తు చేశారు. 2,600మంది కిడ్నీల మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అవయవాలు దానం చేసేందుకు అర్హతల గురించి వివరించారు. దాతలకు అవగాహన కల్పిస్తున్న వలంటీర్లలు, అధికారులు, వైద్య సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. అవయవ దానం చేసిన వ్యక్తులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని వీర వందనం సమర్పించేలా సీఎంతో మాట్లాడతానన్నారు. అవయవ దానం చేసిన కుటుంబసభ్యులకు ప్రశంసా పత్రం, ఆర్థిక సహాయం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ అవయవ దానం దినోత్సవం సందర్భంగా ఈనెల 3న కేంద్రం అందించే అవార్డుకు మన రాష్ట్రం ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలు సభ్యత్వాలు తీసుకునే సమయాల్లో అవయవ దానంపై అవగాహన కల్పించి వారిచేత ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. తాను కూడా అవయవ దానానికి సమ్మతి తెలిపి అప్పటికప్పుడు ప్రొసీజర్ పూర్తిచేశారు.

ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన సొంత జిల్లాలో సైతం మెడికల్ కాలేజీలు పూర్తి చేయలేకపోయారని మంత్రి విమర్శించారు. ఆరోగ్యశ్రీ తీసివేశారని విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఆసుపత్రులు బకాయిలు చెల్లించాలని లేఖ రాశాయని, జగన్ పాలనలో 14సార్లు లేఖలు రాశారన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, నేత్ర దానం చేసేందుకు చాలా మంది వస్తున్నారని, ఇదే క్రమంలో అవయవ దానంపై వేలాది మంది రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎయిమ్స్ వైద్య కళాశాల ఏర్పాటులో సీఎం చంద్రబాబు కృషి ఎంతో ఉందని, కేవలం రూ.10లకు ఓపీ సేవలు అందుతున్నాయని చెప్పారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ, అవయవ దానం పూర్తి పారదర్శకమని తెలిపారు. దీనిపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అవయవ దానం చేసిన వారి అంత్యక్రియలకు వలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొని వీర వందనం సమర్పిస్తున్నారన్నారు. దాత కుటుంబసభ్యులకు ప్రశంసా పత్రాన్ని కూడా అందచేస్తున్నామన్నారు. సినీ ప్రముఖులు నాగార్జున, మురళీమోహన్, జగపతిబాబులు అవయవ దాన ప్రచార కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా అవయవ దానం చేసిన వారి కుటుంబాలను సత్కరించారు. తొలుత ఏలూరు లాకుల నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు వైద్య కళాశాలల విద్యార్థులు వాకథాన్ నిర్వహించారు. జీవన్‌దాన్ రాష్ట్ర చైర్మన్ డి.ఎస్.వి.ఎల్ నరసింహం విజయవాడ, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్ కుమార్, డాక్టర్ డి వెంకటేష్, వైద్యులు, వైద్య సిబ్బంది, వలంటీర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, మెడికల్ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల జేఏసీ వైస్ చైర్మన్‌గా వినుకొండ



ధర్నాచౌక్, ఆగస్టు 2 : ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అధికారుల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా వినుకొండ రాజారావు నియమితులయ్యారు. గాంధీనగర్‌లోని కార్యాలయంలో జేఏసీ చైర్మన్ కేవీ కృష్ణయ్య నియామక పత్రాన్ని ఆయనకు శుక్రవారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజారావు ఉన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, జవాబు దారీతనంతో ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం శక్త వంచన లేకుండా పని చేస్తున్న రాజారావును జేఏసీ వైస్ చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు. అధికారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జేఏసీ పటిష్ట నిర్మాణానికి కృషి చేయాలని రాజారావును కోరారు. జేఏసీ ప్రధానకార్యదర్శి మేడిపల్లి అజయ్, కన్వీనర్ ఎం.తిరుపతి నాయుడు పాల్గొన్నారు.



భూమి సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఆలయ భూముల పరిరక్షణకు శ్రీకారం

▸▸ **నందిగామ రామలింగేశ్వరాలయ భూమి సర్వే**

నందిగామ, ఆగస్టు 2 : పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పట్టణంలోని ఆర్ఎస్ నెంబర్ 821-1లో గల 5.38 ఎకరాల భూమిని ఆలయ ఈవో గంగాధర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, దేవదాయశాఖ సర్వేయర్లు సర్వే చేసి హద్దులు నిర్ధారించారు. అత్యంత విలువైన ఈ భూమి నుంచి దిగువకు మూడు రహదారులు ఏర్పాటు చేయగా.. సుమారు ఎకరంన్నర భూమి అన్యాక్రాంతమైంది. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలపై స్పందించిన అధికారులు సంయుక్త సర్వేకు ఆదేశాలు జారీచేశారు. ఈ క్రమంలో శుక్రవారం అధికారులు సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించారు. నందిగామ, చందర్లపాడు మధ్య ఏర్పాటు చేసిన ఆర్అండ్‌బీ రోడ్డు కూడా ఈ భూమిలోనే ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీనిపై ఆర్అండ్‌బీకి నోటీసులు పంపుతామని ఈవో తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం..

పట్టణంలో అంతర్భాగంగా ఉన్న ఆలయ భూమి ఎకరం సుమారు రూ.20 కోట్లకు పైగా ధర పలుకుతోంది. అంతటి విలువైన భూమిని డ్రెయినేజీ డంప్‌గా మార్చారు. సమీప ప్రాంతాల్లో నిర్వాసితుల వ్యర్థాలను ఆ భూమిలోకి వదులుతున్నారు. దీనికి తోడు రోడ్డు పక్కన వ్యాపారాలు చేస్తున్న వారు సైతం వ్యర్థాలను ఆ స్థలంలో వేస్తున్నారు. అలయ భూమి పరిరక్షణ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఈవో గంగాధర్‌ను వివరణ కోరగా, వారం రోజుల్లో భూమి శుభ్రం చేయిస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

9న క్విట్ కార్పొరేట్‌ను జయప్రదం చేయండి

▸▸ **వడ్డే శోభనాద్రీశ్వరరావు**

ధర్నాచౌక్, ఆగస్టు 2: దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్లను బహిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిచ్చారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సమితి సమావేశం శుక్రవారం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సంయుక్త కిసాన్‌మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 9న 'క్విట్ కార్పొరేట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రైతులు, ప్రజలు ఈ కార్యక్రమానికి మద్దతు పలకాలన్నారు. రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాల్లోకి ఆదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీల అధికారులను సలహాదారులుగా నియమించారని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాల అమలుకు కేంద్రప్రభుత్వం పూనుకుందన్నారు. సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపి కార్పొరేట్లపైన సంపద పన్ను రద్దు చేయడమేకాక కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 నుంచి 20 శాతానికి తగ్గించడం వల్ల కేంద్రానికి ఏడాదికి సుమారు రూ. 1.45 లక్షల కోట్ల ఆదాయం తగ్గుతుందన్నారు. సీనియర్ రైతు నేతలు కేశవరావు, కేవీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో చెస్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్, ఆగస్టు 2 : కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్, సన్‌స్టార్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 10న జిల్లా అండర్-13 బాలబాలికల, 11న అండర్-9 బాలబాలికల చెస్ ఎంపిక పోటీలు మచిలీపట్నం సన్‌స్టార్ స్కూల్లో నిర్వహిస్తున్నట్టు జిల్లా సెక్రటరీ ఎస్ఎం ఫణికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-13 కేటగిరిలో తొలి రెండుస్థానాల్లో నిలిచినవారిని శ్రీకాకుళం, అండర్-9 విజేతల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారిని విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామన్నారు. వివరాలకు 81254 44413, 9700775220 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉదయం పోస్టింగ్.. సాయంత్రానికి బ్రేక్

విజయవాడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : అప్పటి వరకు ట్రాఫిక్‌లో ఉన్న ఇన్‌స్పెక్టర్‌కు లా అండ్ ఆర్డర్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఆయన ఉప్పొంగిపోయారు. ఉత్తర్వులు వెలువడిన కొద్ది గంటల్లోనే ఆ పోస్టింగ్ బ్రేక్ పడింది. కృష్ణా జిల్లా గన్నవరం ట్రాఫిక్ 1 పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న వి.పెద్దిరాజును గుడివాడ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఏలూరు రేంజ్‌లో 41 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ డీఐజీ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఇందులో పెద్దిరాజుకు పోస్టింగ్ ఇచ్చారు. పెద్దిరాజుపై అనేక ఆరోపణలు ఉన్నాయి. గడచిన ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించినట్టు విమర్శలు ఉన్నాయి. దీనితో పెద్దిరాజు పోస్టింగ్‌కు బ్రేక్‌లు పడ్డాయి.

విజేత
Fresh Healthy Living

VIJETHA®

CELEBRATING 25 YEARS OF VIJETHA

*CURRENCY NAGAR, VIJAYAWADA-520008. PH:7416660615 | *'Y' JUNCTION, GOLLAPUDI, VIJAYAWADA - 521 225 PH:.63017 52671
*ASHOK NAGAR, VIJAYAWADA - 520 007, PH:.73306 66684 | *6TH LINE BRINDAVAN GARDENS, GUNTUR - 522 007, PH.91007 87928

Product	Unit / MRP	Offer
Rakhi's		PRICE RANGE ₹20-99
DRUM STICK	PER PC	₹9 Vijetha Price
DOSAKAYA	PER KG	₹34 Vijetha Price
COCONUT	PER PC	₹25 Vijetha Price
KADDU (BOTTLE GOURD) / KHEERA	PER KG	₹39 Vijetha Price
BEET ROOT / CABBAGE	PER KG	₹39 Vijetha Price
ONION RED	PER KG	₹39 Vijetha Price
TOMATO LOCAL	PER KG	₹39 Vijetha Price
BENDI	PER KG	₹42 Vijetha Price
TURAI (RIDGE GOURD)	PER KG	₹45 Vijetha Price
DONDA	PER KG	₹48 Vijetha Price
POTATO	PER KG	₹49 Vijetha Price
BANANA RAW	PER KG	₹59 Vijetha Price
CAPSICUM	PER KG	₹65 Vijetha Price
KIRAN MELON	PER KG	₹19 Vijetha Price
ORANGE IMPORTED	PER PC	₹35 Vijetha Price
KIWI FRUIT REGULAR	PER PC	₹36 Vijetha Price
BANANA FRUIT	PER KG	₹38 Vijetha Price
DRAGON FRUIT	PER PC	₹39 Vijetha Price
KHARBUJA (MUSK MELON)	PER KG	₹39 Vijetha Price
PAPAYA	PER KG	₹52 Vijetha Price
JAMAKAYA (GUAVA)	PER KG	₹139 Vijetha Price
POMEGRANATE	PER KG	₹199 Vijetha Price
APPLE ROYAL GALA	PER KG	₹279 Vijetha Price
VIJETHA WHOLE WHEAT ATTA 5KG	MRP ₹ 420	BUY 1 GET 1 FREE Vijetha Offer
AASHIRVAAD NATURE SUPER FOOD ORGANIC ATTA 5KG	MRP ₹ 380	₹229 Vijetha Price
HERITAGE GHEE COW 1000ML POUCH	MRP ₹ 685	₹599 Vijetha Price Get Container worth ₹160 FREE
DAAWAT HERITAGE BASMATI RICE PLATINUM 1KG	MRP ₹ 265	₹99 Vijetha Price
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO 400G BOX	MRP ₹ 310/320	BUY 1 GET 1 FREE Vijetha Offer
RAAGA SUNFLOWER OIL 1LTR POUCH	MRP ₹ 145	₹109 Vijetha Price
TATA CHAKRA GOLD CARE 250 GM	MRP ₹ 240	BUY 1 GET 1 FREE Vijetha Offer
SUNFEAST YIPPEE NOODLES MAGIC MASALA 420G	MRP ₹ 84	₹30 OFF ON MRP Vijetha Offer
PARLE RUSK BREAD TOAST 1KG	MRP ₹ 200	BUY 1 GET 1 FREE Vijetha Offer
SUNFEAST DARK FANTASY CHOCO FILLS 600G / YUMFILLS WHOOPIE PIE 253G	MRP ₹ 350/170	BUY 1 GET 1 FREE Vijetha Offer
JERSEY DOODH PEDA 190G	MRP ₹ 180	BUY 1 GET 1 FREE Vijetha Offer
AMBICA APPALAM NO-5	MRP ₹ 107	BUY 1 GET 1 FREE Vijetha Offer
NUTELLA FERRERO COCOA SPREAD 350G	MRP ₹ 399	₹40 OFF ON MRP Vijetha Offer
THREE MANGO PICKLE 300G BOTTLE (ENTIRE RANGE)	MRP ₹ 110	BUY 1 GET 1 FREE Vijetha Offer
BINGO NO RULZ MASALA CURLZ 80G	MRP ₹ 50	BUY 1 GET 1 FREE Vijetha Offer
SAFFOLA MEALMAKER SOYA CHUNKS 400G	MRP ₹ 150	BUY 1 GET 1 FREE Vijetha Offer
HERITAGE MILK SHAKES 180ML TETRA (VANILLA/STRAWBERRY/CHOCOLATE) BADAM CHARGER WITH REAL BITS 180ML BOT	MRP ₹ 40	BUY 1 GET 1 FREE Vijetha Offer
SLICE MANGO DRINK 1.75LT	MRP ₹ 99	₹59 Vijetha Price
MINUTE MAID PET PULPY ORANGE 1LT	MRP ₹ 90	₹15 OFF ON MRP Vijetha Offer
JERSEY FLAVOURED BADAM MILK 185ML PET BOTTLE	MRP ₹ 40	BUY 1 GET 1 FREE Vijetha Offer
BNATURAL JUICE 1LT (SELECTED RANGE)	MRP ₹ 140	BUY 1 GET 1 FREE Vijetha Offer
HEINEKEN 0*0 NON ALCOHOL BEER 330ML CAN	MRP ₹ 80	BUY 1 GET 1 FREE Vijetha Offer
DABUR RED TOOTHPASTE 300G	MRP ₹ 206	₹30 OFF ON MRP Vijetha Offer
PARACHUTE ADVANCED GOLD COCONUT HAIR OIL 500ML	MRP ₹ 265	BUY 1 GET 1 FREE Vijetha Offer
PEARS SOAP PURE & GENTLE 125G*4PC SET	MRP ₹ 372	₹75 OFF ON MRP Vijetha Offer
DOVE BEAUTY BATHING BAR CREAM 4*125G+1FREE SET	MRP ₹ 463	₹85 OFF ON MRP Vijetha Offer
BRUT DEODORANT / POLICE DEO SPRAY 200ML (ENTIRE RANGE)	MRP ₹ 399/499	BUY 1 GET 1 FREE Vijetha Offer
VIM SOAP ANTI SMELL WITH PUDINA 200G*5PC SET	MRP ₹ 130	₹15 OFF ON MRP Vijetha Offer
SURF EXCEL MATIC LIQUID FRONT LOAD 2LTR POUCH	MRP ₹ 480	₹40 OFF ON MRP Vijetha Offer
COMFORT FABRIC CONDITIONER 2LTR POUCH (MORNING / PINK FRESH)	MRP ₹ 480	₹65 OFF ON MRP Vijetha Offer

OFFERS VALID ON 3rd & 4th AUGUST 2024 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS

Vijetha Supermarkets Pvt. Ltd.

TELANGANA • ANDHRA PRADESH

vijethasupermarkets VijethaSuperMarketsPvtLtd

*Note: All VISA Master Cards, sodexo Cards & Paytm Accepted

Customer Care: 040 - 2303 4165/4185 (10 AM - 5 PM) Email: customercare@vijetha.in

SINCE 1999 In Customer Service

SCAN FOR STORE LOCATION

*T&C Apply.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	96, 105, 116
చికెన్ విత్ స్కిన్	180
చికెన్ స్కిన్‌లెస్	190

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.50

40వ డివిజన్‌లో ఫ్రైడే డ్రైడే ర్యాలీ



విద్యాధరపురం, ఆగస్టు 2: భవానీపురం 40వ డివిజన్ పరిధిలో శుక్రవారాన్ని పురస్కరించుకొని సచివాలయ, ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది, శానిటరీ వర్కర్లు, తదితరులతో కలసి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పొనుగుపాటి వెంకట సుబ్బయ్య ఫ్రైడే డ్రైడే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మన్నం నారాయణరావు, గంగవరపు సురేష్, మర్రినేని ఆదినారాయణ, పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ఏర్పాట్ల పరిశీలన

వన్‌టౌన్, ఆగస్టు 2 : కాళేశ్వరరావు మార్కెట్ వద్ద అన్న క్యాంటీన్ కోసం సిద్ధం చేస్తున్న భవనాన్ని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శుక్రవారం జోనల్ కమీషనర్ రమ్య కీర్తనతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి పశ్చిమలో మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. జోనల్ కమీషనర్ రమ్యకీర్తన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విభాగాల అధికారుల సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవం నాటికి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువస్తామని, పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు.

భవానీపురం: 44వ డివిజన్‌లోని చెరువు సెంటర్, అప్పలస్వామి క్వారీ, రామరాజ్యనగర్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరీ కార్యాలయ కార్యదర్శి పి శ్రీధర్ శుక్రవారం పర్యటించారు. ఏ చిన్న సమస్య ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో తెలపాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన చెబుతూ రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్ల సమస్యలను వేగంగా అధిగమిస్తామని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. వేణుగోపాలరావు, డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, జనసేన నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్, బీజేపీ నాయకులు పచ్చిపులుసు శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

పశ్చిమ మండల తహసీల్దార్‌గా ఇంతియాజ్ పాషా



విద్యాధరపురం, ఆగస్టు 2 : సమర్థవంతంగా మెరుగైన పాలన అందిస్తానని, అందరి సహకారంతో సమస్యలు పరిష్కరిస్తానని పశ్చిమ మండల తహసీల్దార్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఇంతియాజ్ పాషా అన్నారు. పశ్చిమ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో కరకట్ట నివాసాల క్రమబద్ధీకరణ, కొండ ప్రాంత ఇళ్ల క్రమబద్ధీకరణ వంటి వాటితోపాటు కొండచరియలు విరిగి పడటం వంటి అనేక సమస్యలు ఉన్నాయి.

యువతిని వేధిస్తున్న యువకుడిపై కేసు

అజిత్‌సింగ్‌నగర్, ఆగస్టు 2 : యువతిని ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్న యువకుడిపై శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన యువతి నగరంలోని ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్టుగా పని చేస్తుంది. ఆసుపత్రికి వెళ్లి వచ్చే క్రమంలో అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన రేవంత్ యువతి వెంటపడి వేధిస్తున్నాడు. తనని పెళ్లి చేసుకోవాలని లేని పక్షంలో చంపుతానని బెదిరింపులకు గురి చేయడంతో యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అత్యాచారం

● సస్పెక్ట్ షీటర్‌పై పోక్సో కేసు నమోదు

అజిత్‌సింగ్‌నగర్, ఆగస్టు 2 : బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఓ సస్పెక్ట్ షీటర్‌పై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన బాలిక(17)కు అదే ప్రాంతానికి చెందిన నెలపట్ల ప్రేమ్ కుమార్(సస్పెక్ట్ షీటర్)తో పరిచయం ఉంది. ప్రేమ పేరుతో బాలికను ప్రేమ్‌కుమార్ గుణదలలోని బంధువుల ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తిరిగి ఉదయం బాలిక ఇంటికి వచ్చింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పింగళి వెంకయ్యకు నివాళి అర్పిస్తున్న ఏడీఆర్ఎం పీఈ అడ్విన్, తదితరులు, ఆకాశవాణి ప్రతినిధులు, శివాజీకేఫ్ సెంటర్‌లో, కూరపాటి చంద్రశేఖరరావు పాఠశాలలో..

పింగళి వెంకయ్య సేవలు స్ఫూర్తిదాయకం

రైల్వేస్టేషన్, ఆగస్టు 2 : జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతిని పురస్కరించుకుని విజయవాడ రైల్వే డివిజన్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి డివిజనల్ ఏడీఆర్ఎం (మౌలిక సదుపాయాలు) పీఈ అడ్విన్ ఘన నివాళులు సమర్పించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన అడ్విన్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య చేసిన సేవలను కొనియాడారు. రైల్వే స్టేషన్ ప్రాంతంలోనే జాతీయ జెండా రూపకల్పన జరగటం విజయవాడకు ఎంతో గొప్ప కీర్తిని తెచ్చిపెట్టిందన్నారు. జాతీయ జెండా రూపకల్పనలో వెంకయ్య దూరదృష్టి ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. సీనియర్ రైల్వే అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో...

విజయవాడ కల్చరల్: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆకాశవాణి డీడీజీ సోమేశ్వరరావు మాట్లాడుతూ నేటికాలం యువత స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ విభాగ అధిపతి బి.వెంకటేశ్వర్లు, ఏవో సూర్యనారాయణ, కో- ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ చుండూరు మాణిక్యారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తా

సత్యనారాయణపురం: జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్యను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశభక్తిని పెంపొందించుకోవాలని 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి అన్నారు. పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు సత్యనారాయణపురం శివాజీకేఫ్ సెంటర్‌లో మురళీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పింగళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పింగళి వెంకయ్యకు భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు. పింగళి వెంకయ్య విగ్రహాన్ని డివిజన్‌లో ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. శర్మ, రమేష్, గంగాధర్, రెడ్డి, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

కూరపాటి హైస్కూల్‌లో ...

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని కూరపాటి చంద్రశేఖరరావు పాఠశాలలో శుక్రవారం జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ కలిసి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గానుగుల యుగంధర్ ఆచార్య జాతీయ జెండా ఆవిష్కరణ పూర్వాపరాలను వివరించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య జీవితంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

శాకంబరీదేవి అలంకరణలో నాగమానసాదేవి



నాగమానసాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

గవర్నర్‌పేట, ఆగస్టు 2: లెనిన్ సెంటర్‌లోని ఓంశ్రీ షిర్డీ నాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో శుక్రవారం నాగమానసాదేవిని శాకంబరీదేవిగా అలంకరించారు. అమ్మవారిని అన్నిరకాల కూరగాయలు, పండ్లు, పూలతో ఆరాధించారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలోనాగమానసాదేవికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మందిరంలో మూడు రోజులపాటు శాకంబరీదేవి ఉత్సవాలు నిర్వహిస్తామని, ఆదివారం అన్నప్రసాద వితరణ జరుగుతుందని సుధాస్వామి తెలిపారు. అలంకరణ కార్యక్రమంలో వెన్నా అంజనేయులు, రమాదేవి దంపతులు, పద్మ, ఇందిర, భవానీ, వరలక్ష్మీ, ధనలక్ష్మీ, చిన్నమ్మ పాల్గొన్నారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.



రామలింగేశ్వర స్వామికి అలంకారం

రామలింగేశ్వర స్వామికి అభిషేకం

వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని విజయ దుర్గా రామలింగేశ్వర పంచ ముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శుక్రవారం ప్రదోషకాల సమయంలో రామలింగేశ్వరస్వామికి మహన్యాసపూర్వక ఏకరుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివుని జన్మ నక్షత్రం అయిన ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి కూడా కావటంతో శివుడికి అభిషేకం, ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. నమక, చమక పారాయణలతో పాటు 11 రకాల ద్రవ్యాలతో మహన్యాస పూర్వకంగా అభిషేకాదులు నిర్వహించి, మంత్రపుష్పం, హారతి సమర్పించారు. పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించిన చిట్టా అమర్ సుధీర్

క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

● చిట్టా అమర్ సుధీర్

వన్‌టౌన్, ఆగస్టు 2 : క్రీడల్లో విద్యార్థులు రాణించి తమ ప్రతిభకు పదును పెట్టుకోవాలని పొట్టిశ్రీరాములు చలువాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజీ కార్యదర్శి చిట్టా అమర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కాలేజీ క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12 వరకు పోటీలు కొనసాగుతాయని చెప్పారు. కోశాధికారి కె. రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. పతంజలి శాస్త్రి, క్రీడా విభాగాధిపతి ఎం. విక్టర్ జాన్సన్ పాల్గొన్నారు.

పరుచూరి ప్రసాద్ తండ్రికి ఎంపీ పరామర్శ



పాయకాపురం, ఆగస్టు 2 : టీడీపీ నేత, టీఎన్‌టీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ తండ్రి సాంబశివరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ కేశినేని చిన్ని శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పాయకాపురం కండ్రిక కాలనీలోని పరుచూరి ప్రసాద్ నివాసానికి వచ్చిన ఎంపీ సాంబశివరావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పాయకాపురం, ఆగస్టు 2 : తాళం వేసిన ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటనపై నున్న రూరల్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం వాంబేకాలనీ డీ బ్లాక్‌లో ఉంటున్న మహ్మద్ ఖలీల్ కుటుంబ సభ్యులు గురువారం ఉదయం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా తలుపులు పగులకొట్టి ఉండటాన్ని గుర్తించారు. లోపలికి వెళ్లగా సామాన్లు చిందరవందరగా పడి ఉండటంతో ఇంట్లో చోరీ జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇంట్లో రూ. 20 వేలు నగదు, 20 తులాల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు బాధితులు నున్న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎంసీ కాంప్లెక్స్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

వన్‌టౌన్, ఆగస్టు 2 : గవర్నర్‌పేటలోని ఏఎంసీ కాంప్లెక్స్‌లోని ఒక షాపు ముందు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం పోలీసులకు సమాచారం రావటంతో గవర్నర్‌పేట పోలీసులు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించారు. మృతుడికి సంబంధించిన ఎటువంటి వివరాలు లేకపోవటంతో పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. వ్యక్తి వివరాలు తెలిసినట్లయితే 0866-2576023 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

కృష్ణానదిలో యువకుడి మృతదేహం

సీతమ్మవారి పాదాల వద్ద ఉన్న కృష్ణానదిలో యువకుడి(25) మృతదేహం లభ్యమైంది. ఘాట్‌లో దుస్తులు ఉతకటానికి వెళుతున్న కొత్తపేటకు చెందిన చిటికెల వీరబాబు మృతదేహాన్ని గమనించారు. మృతదేహం నీటిలో తేలియాడుతూ ఉంది. మృతుడి ఒంటిపై నలుపురంగు డ్రాయర్ మాత్రమే ఉంది. ఈ మేరకు కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఆటో బోల్తా : వ్యక్తి మృతి

విద్యాధరపురం, ఆగస్టు 2 : రాణిగారితోట నేతాజీ డౌన్ వద్ద శుక్రవారం రాత్రి ఆటో బోల్తా పడి వన్‌టౌన్ బ్రాహ్మణ వీధికి చెందిన దేవిరెడ్డి నాగేశ్వరరావు (56) మృతిచెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం దేవిరెడ్డి నాగేశ్వరరావు అతని బంధువు అంజయ్య ఆటోలో స్క్యూ బ్రిడ్జి నుంచి వన్‌టౌన్‌కు ఆటోలో బయలుదేరారు. ఆటోను అంజయ్య నడుపుతుండగా అతని పక్కనే నాగేశ్వరరావు కూర్చొన్నాడు. నేతాజీ డౌన్ వద్దకు వచ్చేసరికి ఆ ప్రాంతంలో మలుపు ఉండటం గమనించకుండా మరింత వేగంగా వెళ్లటానికి అంజయ్య ప్రయత్నించాడు. అంజయ్య పక్కనే కూర్చొన్న నాగేశ్వరరావు కిందపడ్డాడు. అతని మీద ఆటో పడింది. ఈ సంఘటనలో నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. అంజయ్య అక్కడి నుంచి పారిపోవటానికి ప్రయత్నించగా స్థానికులు, ఆటో డ్రైవర్లు పట్టుకొని దేహశుద్ధి చేశారు. 108 సిబ్బంది నాగేశ్వరరావును పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ట్రాఫిక్ సీఐ, కృష్ణలంక పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించి, మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	96, 105, 116
చికెన్ విత్ స్కిన్	180
చికెన్ స్కిన్‌లెస్	190



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.50

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

నందిగామ రూరల్, ఆగస్టు 2: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. గోళ్లమూడి గ్రామ టీడీపీ అధ్యక్షుడు గాడిపర్తి శ్రీనివాసరావు సొంత ఖర్చుతో మరమ్మతులు చేయించిన ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పథకానికి మరమ్మతులు చేయించిన శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరరావు, బత్తిన రవి, చావా అర్జున్, విద్యుత్ ఏఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ కార్యవర్గం

తిరువూరు, ఆగస్టు 2: ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ తిరువూరు డివిజన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికయ్యింది. గీతమ్స్ స్కూల్‌లో శుక్రవారం యూనియన్ అధ్యక్షుడిగా కె.నరసింహారావు(నాగార్జున స్కూల్), కార్యదర్శిగా ఎన్.వెంకట్(శ్రీశ్రీ), కోశాధికారిగా సీతారామిరెడ్డి(వివేకానంద), ఉపాధ్యక్షుడుగా కె.వి.హెమకృష్ణ(సాయితేజ),సహాయ కార్యదర్శిగా బి.వాణి(వివేకానంద) ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ జి.మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు మండల తహసీల్దార్‌గా ఆశయ్య

ఎ.కొండూరు : తహసీల్దార్‌గా బి.ఆశయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సమయంలో ఈ జిల్లా నుంచి తూర్పు గోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడి నుంచి ఆశయ్యను ఎ.కొండూరు తహసీల్దార్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది.

గంపలగూడెం తహసీల్దార్‌గా రాజకుమారి

గంపలగూడెం: గంపలగూడెం తహసీల్దార్‌గా వి.రాజకుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

పెనుగంచిప్రోలు తహసీల్దార్‌గా శాంతిలక్ష్మి

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు తహసీల్దార్‌గా ఎ.శాంతిలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ టౌన్ నుంచి ఆమె ఇక్కడికి వచ్చారు. ముందుగా తిరుపతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పశువైద్యశాలను పట్టించుకోరా..?

● వర్షం పడితే నీరంతా ఆవరణలోనే
● నిరుపయోగంగా వ్యాధి నిర్ధారణ ల్యాబ్

తిరువూరు : ప్రభుత్వ పశువైద్యశాల అపరిశుభ్రతకు నిలయంగా మారిందన్న విమర్శలు పశుపోషకులనుంచి వినిపిస్తున్నాయి. వైద్యశాల లోతట్టులో ఉండటంతో కొద్దిపాటి వర్షం కురిసినా ఆ నీరంతా అవరణలో నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి. చికిత్స నిమిత్తం తమ పశువులను ఆసుపత్రికి తీసుకువచ్చిన రైతులు, ఈ బురదనీటిలోనే నిలబడవల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షంపడితే ఆవరణ మొత్తం నీటితో నిండిపోయి వైద్యశాల సిబ్బంది విధులకు వెళ్లేందుకు కూడా నానా అగచాట్లు పడాల్సిన పరిస్థితి. వర్షపు నీటిలో, బురదలో ఎక్కువ సేపు నిలబడి ఉంటే గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

నిరుపయోగంగా ప్రయోగశాల..

పశువైద్యశాల ఆవరణలో రూ.16.10 లక్షలతో నిర్మించిన నియోజకవర్గం స్థాయి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగాశాల నిరుపయోగంగా ఉంది. 2023 ఆగస్టు 8న ఈ ప్రయోగశాలను అప్పటి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ప్రారంభించారు. ల్యాబ్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ల్యాబ్ టెక్నీషియన్, ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులకుగాను, ప్రస్తుతం ల్యాబ్ టెక్నీషియన్ ఒక్కరే ఉన్నారు. ఈ ల్యాబ్ వినియోగంలోకి రావాలంటే త్రీఫెస్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంది. సుమారు ఏడాదిగా విద్యుత్ సౌకర్యం లేక ఈ ప్రయోగశాల నిరుపయోగంగా మారింది.



ప్రభుత్వ పశువైద్యశాల దుస్థితి.. నిరుపయోగంగా రోగనిర్ధారణ ప్రయోగాశాల

ప్రతిపాదలు పంపాం : కిషన్‌సింగ్, ఏడీఏ

పశువైద్యశాల ఆవరణ మెరక చేసేందుకు అధికారులకు నివేదికలు పంపాం. పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలకు త్రీఫెస్ కరెంటు సర్వీసు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికను అందజేశాం.



మైలవరం ఎల్బీఆర్సీఈలో నివాళులర్పిస్తున్న కళాశాల యాజమాన్యం

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

మైలవరం, ఆగస్టు 2 : లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో యాజమాన్యం పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.శివహరిప్రసాద్ పాల్గొన్నారు. **జి.కొండూరు :** ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో వెంకయ్య చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ కొల్లి నాగేశ్వరరావు పూలమాల వేసినివాళులర్పించారు.

రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి

గంపలగూడెం, ఆగస్టు 2: మండలంలో మినిమం టైమ్ స్కేల్ కింద పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుల స్థానంలో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులను నియమించాలని యూటీఎఫ్ నాయకులు పోతురాజు ఏడుకొండలు, జి.కోటేశ్వరరావు శుక్రవారం ఎంఈవో ఎ.శ్యామ్ సుందర్‌కు వినతిపత్రం అందించారు. పెదకొమెర మోడల్ స్కూల్లో ఈనెల 8న చేపడుతున్న ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణపై పాఠశాలల ప్రధానోపాధ్యాయుతో ఎంఈవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయాలి

ఎ.కొండూరు, ఆగస్టు 2 : ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ మాట్లాడుతూ మే బకాయిలు చెల్లించాలేదని, కొన్ని గ్రామాల్లో పనులు ఆపేశారు. కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆనందరావు, వెంకటేశ్వరావు, రామకృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

హిందీ పరీక్ష ఫీజు గడువు పెంపు

తిరువూరు, ఆగస్టు 2: దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే హిందీ పరీక్షలకు సంబంధించి, అపరాధ రుసుంతో ఫీజు చెల్లించేందుకు ఈనెల 5వ తేదీ వరకు గడువు పెంచినట్లు హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ శుక్రవారం తెలిపారు. సెప్టెంబరు 14, 15 తేదీల్లో ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు జరుగుతాయన్నారు. వివరాల కోసం 94408 48924లో సంప్రదించాలన్నారు.

ఎమ్మార్పీఎస్ సంబరాలు

మైలవరం, ఆగస్టు 2: మైలవరంలో ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు చేశారు. బోసుబొమ్మ సెంటర్‌లో అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. దూరు రవికిరణ్, నూతక్కి సతీష్‌కుమార్, కోట రవి, బుద్దే సుధాకర్, లింగాల నిరీక్షణరావు, చాట్ల సువర్ణరాజు పాల్గొన్నారు. **వత్సవాయి :** ఎమ్మార్పీఎస్ నాయకుడు యండ్రాతి రమేష్ మక్కపేట వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కాంతారావు, వై.బాబురావు, ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

వారోత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేటలో పౌష్టికాహారం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నందిగామలో మాట్లాడుతున్న సీడీపీవో భాగ్యరేణుక

జగ్గయ్యపేట, ఆగస్టు 2: తల్లిపాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. పట్టణంలోని పెద్ద రామాలయంలో చిల్లకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. తల్లిపాలతో శిశువులకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని, ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మీభార్గవి, ఏసీడీపీవో నాగమణి, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గొట్టి నాగరాజు పాల్గొన్నారు.

నందిగామ రూరల్ : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని సీడీపీవో భాగ్యరేణుక అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పట్టటం వల్ల బిడ్డ రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఏసీడీపీవో కృష్ణకుమారి, సూపర్‌వైజర్‌లు వెంకట్రావమ్మ, కరుణకుమారి, తారాబీ పాల్గొన్నారు.

ఎ.కొండూరు: శిశు మరణాలు తగ్గాలంటే ప్రతి బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలని తిరువూరు ఐసీడీఎస్ అధికారి సత్యవతి అన్నారు. కంభంపాడులో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు తాగిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు వెంకట కుమారి, శివకుమారి, ఏఎన్ఎంలుపాల్గొన్నారు.

గంపలగూడెం : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురష్కరించుకొని గంపలగూడెంలోని ఓ 32 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, తల్లులకు, కిషోర్ బాలికలకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించి పోస్టర్లను విడుదల చేశారు. మునిలక్ష్మి, సరస్వతి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

వీరులపాడు: ఆరు మాసాలు వచ్చే వరకు బిడ్డలకు విధిగా తల్లిపాలు ఇవ్వాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి సూచించారు. పెద్దాపురం, జుజ్జూరు గ్రామాల్లో శుక్రవారం తల్లిపాల విశిష్టతను వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : అనిగండ్లపాడు, పెనుగంచిప్రోలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ ఉషారాణి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి వివరించారు.

వేమిరెడ్డిపల్లిలో మెడికల్ క్యాంప్

విస్సన్నపేట: వేమిరెడ్డిపలిల్లో శుక్రవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో జి.విజయ్‌కుమారి తెలిపారు. వైద్యాధికారి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

జి.కొండూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధులు దరి చేరవని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ఎస్.వి.శివ ప్రసాద్ యాదవ్ అన్నారు. జి.కొండూరు దళితవాడలో శుక్రవారం పర్యటించి వ్యక్తిగత పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. సర్పంచ్ మండల అరుణ, ఆవోపీఆర్డీ భారతి, కార్యదర్శి బసవలింగేశ్వరరావు పాల్గొన్నారు.

మైలవరం : మైలవరం పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. కార్యదర్శి రఫీ పాల్గొన్నారు.

విస్సన్నపేట: విస్సన్నపేటలో దోమలు, కుక్కల బెడద అధికంగా ఉండటంతో పట్టణ ప్రజల వినతులమేర శుక్రవారం సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి చర్యలు చేపట్టారు. సుమారు 100 కుక్కలను గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టుకొని పట్టణానికి దూరంగా తరలించారు. ఈవో హరికృష్ణ కుమార్, ఎస్ఈవో బాబువలి, ఎంపీహెచ్‌వో సత్యం పాల్గొన్నారు.

బెంగళూరు వెళ్లి పెంఛన్ అందజేత

జగ్గయ్యపేట రూరల్ : వేదాద్రి గ్రామానికి చెందిన నీలయ్య, సౌందర్యల పెద్దకుమారుడైన తేజవర్ధన్ తలసేమియా వ్యాధితో బాధపడుతుండటంతో ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసింది. తేజవర్ధన్‌కు పింఛన్‌ను శుక్రవారం గ్రామ సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేష్ బెంగళూరు వెళ్లి అందించారు. వారు కృతజ్ఞతలు తెలిపారు.

జగ్గయ్యపేట : ఆపరేషన్ కోసం ఖమ్మం వెళ్లిన పట్టణంలో శివాలయం వీధికి చెందిన మద్దుల శిరోమణికి సచివాలయ సిబ్బంది శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఫించన్ అందజేశారు. శిరోమణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జగ్గయ్యపేట రూరల్: పోచంపల్లి గ్రామానికి చెందిన జ్యోతి గోపీ (26) డివైడర్‌ను ఢీకొని గురువారం రాత్రి మృతి చెందాడు. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి తరలించి పోస్టుమార్టం అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

చికిత్స పొందుతూ..

గంపలగూడెం : వినగడప - అనుముల్లంక రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గంపలగూడెం వ్యక్తి షేక్ మైబేరి (32) శుక్రవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు.

సారా స్వాధీనం : మహిళ అరెస్టు

తిరువూరు: విస్సన్నపేట మండలంలో చంద్రుపట్లలో దుర్గం వెంకటేశ్వరమ్మను అదుపులోకి తీసుకొని, రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకొన్నట్లు సీఐ తెలిపారు. అనంతరం గ్రామంలో గంజాయి నిర్మూలనపై సదస్సు నిర్వహించారు. వెంకటేశ్వరమ్మతో పాటుగా, ఎన్‌డీపీఎల్ కేసులో దుబ్బకు సంధ్యలను తిరువూరు, విస్సన్నపేట తహసీల్దార్ల వద్ద బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు. అక్షర సాయి డిగ్రీకాలేజీలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై సదస్సు నిర్వహించడంతో పాటుగా, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

సమతుల ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

కొమ్మిరెడ్డిపల్లి(తిరువూరు), ఆగస్టు 2: వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం సంస్థ(ఆత్మ)ఆధ్వర్యంలో, భూసార పరీక్షల ఆధారంగా సమతుల ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. కొమ్మిరెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏవో పి.పద్మ మాట్లాడుతూ సాగుల్లో వినియోగించాల్సిన ఎరువుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నామా గోపాల్, గ్రామ వ్యవసాయ సహాయకుడు మనిదీప్ పాల్గొన్నారు.

పల్లగిరి గట్టుపైకి రెండో రోడ్డు

నందిగామ రూరల్, ఆగస్టు 2: పల్లగిరి గట్టుపై కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి రెండో మార్గం పనులను శుక్రవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకితీసుకురావటం జరుగుతుందన్నారు.



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

పెద్ద రామాలయం ఆధునీకరణకు నిధులు : శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట : పట్టణంలో పెద్ద రామాలయంలో పునర్నిర్మాణానికి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం తాత య్య అన్నారు. పెద్దరామాలయం నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఫ్లోరింగ్‌కు త్వరలో అంచనాలు వేయిస్తే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ధర్మకర్త, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు, సిటీకేబుల్ అధినేత పేరూరి కోటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గన్నారు.

అంబారుపేటలో ముత్యాలమ్మకు ఆషాఢ సారె

నందిగామ రూరల్: అంబారుపేటలో వేంచేసియున్న ముత్యాలమ్మకు శుక్రవారం ఆషాడం సారె సమర్పించారు.ఈవో సీతారామయ్య అర్చకులు, ప్రజలతో కలిసి మేళతాళాలు, వేద మంత్రోచ్చరణల మధ్య ఆషాఢం సారె సమర్పించారు. గోళ్లమూడిలో గంగా పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవికి చావా అర్జున్‌రావు కుటుంబ సభ్యులు ఆషాడసారె సమర్పించారు. శ్రీనివాసరావు, రామారావు, నాగేశ్వరరావు, రవి, వీరబాబు, మోహనరావు, మహిళలు పాల్గొన్నారు.

శాకంబరీ దేవి అలంకారంలో పార్వతీదేవి

జగ్గయ్యపేట: పట్టణంలో పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో చంద్రమౌళీశ్వరస్వామికి అన్నాభిషేకం, పార్వతీ దేవిని శాకంబరిగా అలంకరించారు. మహాలక్ష్మి ఆలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.గ్రామ దేవత కోట మైసమ్మ తల్లికి పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. రంగనాయకస్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మీ ఆండాల్ అమ్మవారికి అభిషేకాలు, విశేషాలంకరణ చేశారు.





శాకంబరీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరి

కంచికచర్ల రూరల్: ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా కంచికచర్లలోని వాసవీ కన్యకా పరమేశ్వరిని పలు రకాల కూరగాయలతో శాకంబరీదేవిగా అలంకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.